మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# జూరాల డ్యాంపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి

## జూరాల ప్రాజెక్టు డ్యాం పై గ్రామస్తులు ధర్నా

**అమరచింత సెప్టెంబర్ 18, ప్రభాతవార్త;** జూరాల ప్రాజెక్టు డ్యాం పై హై లెవెల్ బిర్జు నిర్మించాలని డిమాండ్ చేస్తూ నందిమల్ల గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు వనపర్తి జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్ మాట్లాడుతూ, జూరాల ప్రాజెక్టు సందర్శన కోసం వచ్చిన భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జిని నిర్మిస్తామని జులై 1న జీవో అమలు చేశారని ఉత్తంకుమార్ రెడ్డి, జారీ చేసిన జీవోను రద్దు చేసి ఆత్మకూరు నుండి జూరాల ప్రాజెక్టు మీద హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తామని జీవో జారీ చేయడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జూరాల ప్రాజెక్టు కోసం అనేక గ్రామాల రైతులు ప్రజలు భూములు ఇచ్చి నష్టపోయిన మళ్లీ బ్రిడ్జి నిర్మించకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. జూరాల ప్రాజెక్టు దగ్గరనే హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. జూరాల ప్రాజెక్టు దగ్గర హై లెవెల్ బిర్జు నిర్మించకుంటే ముంపు గ్రామాల ఆధ్వర్యంలో నిరాహార దీక్షలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, మురళి, ప్రసాద్, మధు, చింతలయ్య, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



హై లెవెల్ బ్రిడ్జ్ జూరాల ప్రాజెక్టు దగ్గర నిర్మించాలని డిమాండ్ చేస్తూ ప్రాజెక్టుపై గ్రామస్తులు ధర్నా



## శరన్నవరాత్రి ఉత్సవాలకు

# ముఖ్యమంత్రికి ఆహ్వానం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో 37 సంవత్సరాలుగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అంగరంగ వైభవోపేతంగా దసరా శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సారి నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డికి గురువారం కల్వకుర్తి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానం అందించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వాసవి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ముఖ్యమంత్రిని కలిసి ఉత్సవాలకు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, ముత్యాలు, పాపిశెట్టి శ్రీనివాస్, ప్రవీణ్, వేణు, వీరేష్, వెంకటేష్ తదితరులున్నారు.



# రోడ్డెక్కిన రైతన్న

అమరచింతలో యూరియా కోసం రోడ్డుపై రైతులు రాస్తారోకో

**అమరచింత సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, కె. రాజన్న మాట్లాడుతూ రైతులు నారుమళ్లు వేసుకొని రెండు నెలలు గడుస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రైతులకు యూరియా సరఫరా చేయడం లేదన్నారు. రైతులు వ్యవసాయ పనులు ఉన్న యూరియా కోసం రైతులు షాపుల దగ్గర పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు ఆగ్రో షాపుల దగ్గర రాత్రి వేళలో అక్కడే నిద్రిస్తున్నారని ,ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న రైతుల దగ్గరకు మండల వ్యవసాయ అధికారి, పోలీసులు ఆందోళన కారులతో చర్చలు జరిపిన ఫలించలేదు. మండల వ్యవసాయ అధికారి అరవింద్, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూరియా సరఫరా చేయడానికి కృషి చేస్తానని ఆయన ఆందోళనకారులకు హామీ ఇచ్చారు. రైతులు రాస్తారోకో చేయడం వల్ల రోడ్డుపై భారీ ట్రాఫిక్ జామ్ అయినది. ఈ కార్యక్రమంలో ప్రేమ రత్నం, కురుమన్న, సి రాజు, అశోక్, రైతులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి

## పేదల పక్షపాతి

# కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ పేదల పక్షపాతి ప్రభుత్వమని, అలాంటి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రగల్బాలు పలికే కేటీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో బహిరంగచర్చకు రావాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేవలం పేపర్ల పై పనులు చూపించేరే తప్ప నిధులు ఎక్కడ మంజూరు చేయాలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేవలం 22 నెలల పాలనలో వనపర్తి నియోజకవర్గానికి సుమారు 33860 మంది రైతులకు దాదాపు రూ. 253కోట్లు రుణమాఫీ చేశామనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగ జిల్లాఅధ్యక్షులు శ్రీలత, మాజీ జిల్లాఅధ్యక్షులు సభ్యులు శంకర్‌ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణం, వనపర్తి మండలం పెద్దమందడి, ఖిల్లాగణపురం, పెబ్బేరు, శ్రీరంగాపురం, రేవల్లి, గోపాల్‌పేట, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎస్‌పి

## యువత యాంటీ డ్రగ్

# సోల్జర్స్‌గా పని చేయాలి

**నారాయణ పేట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం భారీగా విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వాడకం వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబం సమాజాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడంలో పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటోందని చట్టపరమైన చర్యలతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యమని చెప్పారు. విద్యార్థి ర్యాలీలు సమాజంలో మార్పు తీసుకువస్తాయని ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండి డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ శివశంకర్, ఎక్సైజ్ అధికారులు, విద్యార్థి సేన సభ్యులు మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, టౌన్ అధ్యక్షుడు సలీం, మసి పవన్ కుర్వ మనోజ్ స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి

## నలుగురికి తీవ్రగాయాలు

- భూత్పూర్‌కు సమీపంలో రెండు ఆటోలు ఢీకొనగా ప్రమాదం
- ప్రమాదంలో నుజ్జయిన ఆటోలు



మృతి చెందిన గుంపల్లి వంశీ




మృతి చెందిన పాత్లావత్ సక్రీ, నర్సింహ్మారెడ్డి

**భూత్పూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** భూత్పూర్‌కు సమీపంలోని కొత్తమొల్గర శివారులో తుల్జాభవానీ తండా వద్ద రోడ్డుపై గురువారం మధ్యాహ్నం రెండు ఆటోలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు మృతిచెందగా, మరో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. భూత్పూర్ ఎస్సై చంద్ర శేఖర్ తెల్పిన ప్రకారం వివరాల్లోకి వెళితే ఖిల్లాఘనపూర్ నుంచి భూత్పూర్ వైపు వస్తున్న టీజీ 32టీ 2284నెంబరు గల ఆటో ఎదురుగా మహబూబ్‌నగర్ నుంచి నాగర్‌కర్నూల్ వైపు కూల్ డ్రింక్స్ లోడ్‌తో వస్తున్న టీఎస్ 06 వీఏ 1025నెంబరు గల ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో భూత్పూర్ వైపు వస్తున్న ఖిల్లాఘనపూర్ మండలం గట్టుకాడిపల్లికి చెందిన గుంపల్లి వంశీ(24), భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన చౌదరి నర్సింహ్మారెడ్డి(56)లు అక్కడికక్కడే మృతి చెందగా, తలకు బలమైన గాయాలతో తీవ్రరక్తస్రావంతో కొట్టుమిట్టాడు దొంతికుంటతండాకు చెందిన పాత్లావత్ సక్రీ(33) ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. మృతి చెందిన దొంతికుంటతండాకు చెందిన పాత్లావత్ సక్రీ భూత్పూర్‌కు సమీపంలోని హాస్టల్ నుంచి తన ఇద్దరు పిల్లల్ని పెద్దలపండుగ కోసం తీసుకుని వచ్చేందుకు ఖిల్లాఘనపూర్ నుంచి గురువారం ఉదయం ఆటోలో బయలుదేరి వస్తుండగా ప్రమాదంలో పాత్లావత్ సక్రీ తలకు తీవ్రంగా గాయాలై మృతిచెందారు. ఇక మృతి చెందిన మరో వ్యక్తి భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన చౌదరి నర్సింహ్మారెడ్డి బతుకు తెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటూ జీవనం సాగిస్తూండేవాడు. పెద్దల పండుగ కోసం మహ్మదుస్సేన్‌పల్లిలో తన సోదరి ఏర్పాటు చేసిన పెద్దల పండుగలో పాల్గొని తిరిగి వస్తుండగా ప్రమాదంలో చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన ఖిల్లాఘనపూర్ మండలం గట్టుకాడిపల్లికి చెందిన మరో యువకుడు గుంపల్లి వంశీ మహబూబ్‌నగర్ వస్తున్న ఆటో ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాలను శవ పరీక్షల నిమిత్తం జిల్లా ప్రధానాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఆటోల అతివేగమే ప్రమాదానికి కారణమని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# జూరాలకు పెరుగుతున్న వరద

- 26గేట్లు ఎత్తి దిగువకు నీటివిడుదల
- శ్రీశైలం డ్యాంకు 2.40లక్షల ఇన్‌ఫ్లో
- 5గేట్లు ద్వారా సాగర్‌కు నీటివిడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలకు జలకళను సంతరించుకున్నది. పాలమూరు వరప్రదాయిని జూరాలకు స్వల్పంగా వరద పెరిగింది. ప్రాజెక్టుకు 172,000ఇన్‌ఫ్లో నమోదు కాగా, 26గేట్లు ఎత్తి దిగువకు 1,80,000క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పవర్‌హౌజ్‌కు 32,293క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.670టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. జూరాల ఎడమ కాలువకు 1030, కుడి కాలువకు 570 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తంగా అవుట్‌ఫ్లో 2,12,293క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.

### 884అడుగులకు చేరిన శ్రీశైలం

శ్రీశైలం డ్యాం నిండుకుండలా మారింది. గురువారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 884.50అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070టీఎంసీలకు 212.9198 టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 32,293 క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా 152020, సుంకేసుల నుంచి 17,916క్యూసెక్కులు, హంద్రీ నుంచి 2000క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ, కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 66,083క్యూసెక్కులు విడుదల చేశారు. డ్యాం 5గేట్లు 10అడుగులు ఎత్తి 167346 క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి మొత్తంగా 2,40,246 క్యూసెక్కుల వరద దిగువకు అవుతున్నది.



శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు

## తాహసీల్దార్ కార్యాలయంలో

# ఏసీబీ దాడులు

### లంచం కేసులో ఇద్దరు అధికారులను పట్టుకున్న ఏసీబీ

### రూ.40 వేల లంచం డిమాండ్



ఏసీబీకి పట్టుబడిన రెవెన్యూ అధికారులు

**వనపర్తి క్రైమ్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల్లో అవినీతి ఆగడాలు ఆపడానికి ఏసీబీ కఠిన చర్యలు కొనసాగిస్తున్నా.. ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట లంచగొండి అధికారులు పట్టుబడుతున్నా, అవినీతి ఆగక పోవడం విచారకరం.. తాజాగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించి, రెవెన్యూ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులను అదుపులోకి తీసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని నిర్విన్ గ్రామానికి చెందిన రైతుకు చెందిన ఇనాం భూమి రద్దు కోసం వనపర్తి ఆర్డిఓకు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును వనపర్తి ఆర్డిఓ కార్యాలయం నుండి సంబంధిత మండలం కొత్తకోట తహసిల్దార్ కార్యాలయానికి పంపించారు. ఆర్డిఓ ఆదేశాలమేరకు కొత్తకోట మండల తహసిల్దార్ ఆ కార్యాలయంలోని ఎంఆర్ఐ వాసు అదేవిధంగా డిప్యూటీ సర్వేయర్ నవీన్ రెడ్డిలకు దరఖాస్తును పరిశీలించాలని సూచించారు. దరఖాస్తును పరిశీలించిన అధికారులు అనుకూలంగా వివరణ అందించేందుకు 40,000 రూపాయలు చెల్లించాలని రైతును డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఎన్నిసార్లు బతిమిలాడినా కనికరించని –మిగతా4లో..

## రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా

# డి.మధుసూదన్ నాయక్



బాధ్యతలు స్వీకరిస్తున్న మధుసూదన్‌నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు18, ప్రభాతవార్త :** రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా డి.మధుసూదన్ నాయక్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వన్ టౌన్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ రోడ్ హై స్కూల్ సందర్శించారు. విద్యార్థులు ఏ విధంగా ఎక్కువ మార్కులు సాధించాలి మెలకువలను విద్యార్థులకు చెప్పడం జరిగింది. భూత్పూర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ అర్బన్‌మండలాలు తిరిగి ఓటర్ జాబితాసవరణ 2025 కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖలు తిరిగి భవనం ఎక్కడైతే లీకేజిలు, మరమ్మతులకు అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. అన్ని మండలాల తహసీల్దార్స్‌తో 1. రెవెన్యూ సదస్సులు మరియు భూ భారతి దరఖాస్తులను, ఓటర్ జాబితా 2025 లో ఓటర్‌గా నమోదు, మార్పులు చేర్పులు దరఖాస్తులు పరిష్కరించాలని తహసీల్దార్స్‌ని ఆదేశించారు.





సమావేశంలో మాట్లాడుతున్న సి ఐ టంగుటూరి శ్రీనివాస్

## గంజాయి సాగు

# చేసిన వ్యక్తి అరెస్ట్

**గద్వాల టౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటు చేసుకుంది. గద్వాల నియోజకవర్గంలో గట్టు మండలం బోయలగూడెం గ్రామంలో పత్తి మిరప పంటల్లో గంజాయి మొక్కలను సాగుచేస్తున్నట్లు సమాచారం తెలియడంతో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపడం జరిగిందని గద్వాల్ సిఐ శ్రీను తెలిపారు. నిందితుడు బోయలగూడెం శివారులో తాను కౌలుకు వేసుకున్న పొలంలో మిరపపంట, పత్తి పంటల మధ్యలో ఎవరికి అనుమానం రాకుండా, అక్రమంగా తన –మిగతా4లో..

# మత్తు కాదు.. భవిష్యత్తుకే ప్రాధాన్యం ఇవ్వాలి...

- గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తున్న డ్రగ్స్ ప్రభావం
- 100, 112కి సమాచారం ఇవ్వండి
- రహస్యంగా ఉంచుతాం...
  యువతే దేశ భవిష్యత్తు, మత్తు పదార్థాలకు చెప్పండి
- డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణమే లక్ష్యం
- కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్





డ్రగ్స్ రహితపై అవగాహన కల్పిస్తున్న ఎస్పీ, కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** విద్యార్థులు మత్తుకు కాదు, భవిష్యత్తుకే ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, యువతకు పిలుపునిచ్చారు. నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ఈ సమావేశంలో అధికారులు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే మానసిక, శారీరక, సామాజిక ప్రభావాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ వాడకం చదువుపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని, వ్యసనానికి లోనైన వారు నేరాలకు పాల్పడే అవకాశం పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఒకప్పుడు డ్రగ్స్ ప్రభావం ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఉండేది, అయితే ఇప్పుడు అది గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం ఆందోళన కలిగించే అంశమని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు కూడా దీనివల్ల దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని క్రమశిక్షణతో చదువుకుంటూ ముందుకు సాగాలని, నా జీవిత ఉన్నతి, నా కుటుంబ బాధ్యత ఇవే నాకు ముఖ్యమని, డ్రగ్స్‌కి నా జీవితంలో స్థానం లేదనే సంకల్పంతో ఉండాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాను నిర్మించడంలో విద్యార్థులే సైనికుల్లా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ డ్రగ్స్ రవాణా, వాడకం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనల గురించి నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. 100 లేదా 112 నంబర్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని, ఇచ్చే సమాచారాన్ని రహస్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులు సమాజాన్ని మార్చగల శక్తి కలవారని, డ్రగ్స్ అనే అనర్థాన్ని తిప్పికొట్టడంలో వారు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు, ఆరోగ్యంగా, సుస్థిర ఆలోచనలతో ఎదగాలి. డ్రగ్స్ అనే అగ్ని నుంచి మీరే మిమ్మల్ని రక్షించుకోవాలి. పోలీసులు మీతో ఉన్నారు, ధైర్యంగా ముందుకు రండి అని స్పష్టం చేశారు. అనంతరం డ్రగ్స్ రహిత అవగాహన గోడవ పత్రికను ఆవిష్కరించారు, రాష్ట్రస్థాయిలో నిర్వహించిన డ్రగ్స్ రహితపై చిత్రలేఖన పోటీల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఇద్దరు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, సీనియర్ లెక్చరర్లు అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ అంజయ్య, కళాశాల యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ వనిత, నాగర్ కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ గోవర్ధన్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేలం ద్వారా రూ.2.02 కోట్ల ఆదాయం

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన, పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు దీపావళి అమావాస్య నుంచి ప్రారంభం కానున్నాయి .ఈ బ్రహ్మోత్సవాలలో వివిధ వ్యాపారాలు నిర్వహించుకునేందుకుగాను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలంను నిర్వహించారు.గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ జిల్లా కార్యాలయంలో వాయిదా పద్ద టెంకాయల విక్రయము, పూజ సామాగ్రి టెండర్లను నిర్వహించారు.టెంకాయలు విక్రయం టెండర్ ద్వారా రూ.56 లక్షల 25 వేలు, పూజా సామాగ్రి టెండర్ ద్వారా రూ.16 లక్షలు 50 వేలు రావడం జరిగింది. 2024, 25 వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన టెండర్ల ద్వారా కోటి 74 లక్షల 26 వేలు ఆదాయం రాగా 2025 26 బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన టెండర్ల ద్వారా రూ .2 కోట్ల, 2లక్షల 75 వేలు ఆదాయము రావడం జరిగిందని దేవస్థాన ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డిలు తెలిపారు. గత సంవత్సరం టెండర్ల ఆదాయం కన్నా రూ.28 లక్షల 49 వేలు టెండర్ల ద్వారా అధిక ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్ణయించిన నాణ్యత, ధరల మేరకే వ్యాపారాలు కొనసాగించాలని, ఎవరైనా వ్యాపారులు అధిక ధరలకు విక్రయాలు కొనసాగిస్తే వారి టెండర్‌ను రద్దు చేస్తామని వారు హెచ్చరించారు.



బహిరంగ వేలంను నిర్వహిస్తున్న దేవస్థాన అధికారులు

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావం

**బిసి కుల సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్ల ఆంజనేయులు**

**దేవరకద్ర, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ఆధిపత్య కులాల అహంకారానికి వివిధ పార్టీలలో ఉన్న బడుగు బలహీన వర్గాల నాయకులు సతమతమవుతూ వారిని ఎక్కడ ఎదగనీయకుండా 10 శాతం ఉన్న ఆధిపత్య కులాలు 80 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలను శాసిస్తూ, ఈ 80 శాతం ఉన్న వారితో ఓట్లు వేయించుకొని వీళ్ళ మీద పెత్తందారి వ్యవస్థను నడుపుతూ రాజ్యాధికారం నడిపిస్తున్న ఆధిపత్య కులాల అహంకారం అంతం కావడానికి తెలంగాణలో పుట్టిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ సరియైన సమయంలో సరైన సందర్భంలో ఆవిర్భవించినందుకుగాను .తెలంగాణలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు మొత్తానికి కూడా అవకాశాన్ని కల్పిస్తూ, ఈ దేశంలో స్వతంత్రం వచ్చినప్పటినుండి బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ఎదగకుండా వివిధ పార్టీల్లో ఆధిపత్య కులాలు బీసీ లను మభ్యపెట్టి అధికారం చలాయిస్తూ అణచివేస్తూ దానిలో బాధ్యులైన సబ్బండ బీసీ వర్గాలు ఈరోజు తల ఎత్తుకొని నిలబడే పరిస్థితి వచ్చిందని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్ల ఆంజనేయులు అన్నారు. అనంతరం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షునిగా తీన్మార్ మల్లన్నకి, జనరల్ సెక్రెటరీగా బాధ్యత తీసుకున్న సూర్యారావుకి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం

**దేవరకద్ర, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కునే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడం కోసం ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రవేశపెట్టిందని పేరూరు వైద్యాధికారి డా. రాధిక అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరులో శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య నిపుణులచే ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరాల్లో కంటి గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్త పరీక్షలతో పాటు నోటి క్యాన్సర్ ,టెస్టు క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్, రక్తహీనత క్షయ వ్యాధి, టిబి, మానసిక వ్యాధులపై 110 మందికి స్క్రీనింగ్, తదితర అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ రాజన్న, సత్యమ్మ,పిహెచ్ఎన్ పార్వతమ్మ, ఎంపిహెచ్ సిస్టర్స్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు

## విద్యార్థులకు విద్య, సామర్థ్యాలను పెంపొందించాలి

**వెల్టూర్ కాంప్లెక్స్ హెచ్ఎం ఆంజనేయులు**

**ఉప్పునుంతల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతోపాటు అంతర్గత సామర్థ్యాలను, సృజనాత్మకత నైపుణ్యాలను గుర్తించి విద్యార్థులలో పెంపొందించాలని వెల్టూరు కాంప్లెక్స్ హెచ్ఎం ఆంజనేయులు సూచించారు. గురువారం మండలంలోని ప్రాథమిక పాఠశాల ఈరట్వాన్ పల్లి, లతీపూర్, పెనిమిళ్ళ, ప్రాథమికోన్నత పాఠశాల గువ్వలోని పల్లి పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి, సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలపై పరిశీలించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల పనితీరు పట్ల ఆరా తీశారు. అనంతరం తగు సూచనలు, సలహాలు అందించారు. విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయనతోపాటు సిఆర్‌పి శ్రీనివాసులు, ఆయా పాఠశాల హెచ్ఎంలు చందు నాయక్, రవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు త్వరితగతిన

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**108 అంబులెన్స్‌ల ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి**

**గండీడ్ సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రమాద బాధితులకు 108 అంబులెన్స్‌ల ద్వారా త్వరితగతిన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి ఉమ్మడి జిల్లా 108 అంబులెన్స్‌ల ప్రోగ్రాం మేనేజర్ రవి సూచించారు. గండీడ్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు, మరియు వాటి పనితీరు, మందులు, రికార్డులను పరిశీలించారు. ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సరిచేసుకోవాలని ఆయన సూచించారు. కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని, అంబులెన్స్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జానమ్మ , పైలట్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కుంట ఎస్సైగా కృష్ణ ఓబుల్ రెడ్డి

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** చిన్నచింతకుంట మండల ఎస్సైగా గురువారం కృష్ణ ఓబుల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన వికారాబాద్ జిల్లా ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తూ సీసీ కుంట ఎస్సైగా బదిలీ పై రావడం జరిగింది. సీసీ కుంట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రామ్‌లాల్ నాయక్ మహబూబ్‌నగర్ విఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు.

## సైబర్ మోసాలతో కళాజాత

**బిజినేపల్లి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** లట్టుపల్లి గ్రామంలో ఎస్బిఐ శాఖ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై కళాజాత బృందంచే అ వగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కళాకారులు ఆన్లైన్ బ్యాంకింగ్ లావాదేవీలతో పాటు ఫైబర్ మోసాలు బాగా పెరిగాయని తెలిపారు. వీటిని నివారించడానికి తక్షణమే బ్యాంక్ అధికారులను సంప్ర దించాలని, మీ వ్యక్తిగత వివరాలు తెలియని వక్తులతో పంచుకోవద్దని తెలిపారు. బ్యాంకు అధికారుల వలె నమ్మించి ఫోన్లో ఓటిపిలు తెలుసు కొని మీ బ్యాంకు ఖాతాను కాలి చేసే అవకాశం ఉంటుంది అని చెప్పారు. ఎటిఎంలలో కొందరు మోసగాళ్లు కార్డు సైపింగ్ మిషన్‌లో పెట్టి చూసి మీ కార్డును మార్పు చేసే అవకాశాలనుండి అప్రమ త్తంగా ఉండాలి అని తెలిపారు. ఖాతాదారులు ఎప్పటికప్పుడు కెవైసి అప్డేట్ చేసుకోవాలని వివిధ రకాల బ్యాంకు ఇన్సూరెన్సు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యో, బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన యోజన, పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ వంటి ఇన్సూరెన్స్ పథకాలపై కూడా కళాజాత బృందం జానపద పాటల రూపంలో అలరించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎం.నవీన్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ఫారుక్ బాషా బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



లట్టుపల్లిలో కళాజాత బృందం ప్రదర్శన

# పిల్లల సంరక్షణ పట్ల అవగాహన పెంచుకోవాలి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా ముగింపు రోజైన గురువారం ఐసిడిఎస్ బలమూరు ప్రాజెక్ట్ సిడిపిఓ దమయంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్వాడి కార్యకర్తలు పిల్లల సంరక్షణ పట్ల అవగాహన పెంచుకోవాలని అమె పేర్కొన్నారు. బల్మూరు ప్రాజెక్టు పరిధిలోని సీతారామపురం స్టేజ్ వద్ద ఉన్న రైతువేదికలో ఈనెల 16 నుంచి ఉప్పునుంతల, బల్మూరు, లింగాల మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్లకు పోషన్ బి పడాయి బి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం ప్రారంభం రోజు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముగింపు రోజు సిడిపిఓ ధమయంతి ముఖ్యఅతిథిగా హాజరై పోషణ, ఆరోగ్యం, ప్రీస్కూలు విద్యా 5 సంవత్సరాల లోపు పోషణతో పాటు విద్య ఎంతో అవసరమని ఆమె అవగాహన కల్పించారు. నవ చేతన పిల్లల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకి, మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లల సంరక్షణ గురించి పోషణ చిల్డ్రన్ గురించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బల్మూరు ప్రాజెక్టు సిడిపిఓ దమయంతి, సూపర్వైజర్లు బిపాషా, నిర్మల గిరిజ, సునీత పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ పార్వతి,ఉప్పునుంతల, బల్మూరు, లింగాల మండలాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.





అంగన్‌వాడి కార్యకర్తల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న సిడిపిఓ దమయంతి

# ప్రజా ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు అండగా ఉంటాం

**దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :**ప్రజాప్రభుత్వం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లకు అండగా ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నూతన ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు ఆర్థికంగా నిలదొక్కునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. జ్ఞాపకాలకు తీపి గుర్తుగా ఫోటో నిలుస్తుందని, ఈ వృత్తి లో ఉన్న ఫోటోగ్రాఫర్లకు తన వంతు సహకారం అందిస్తామన్నారు.ఫోటోగ్రాఫర్ల సొంత భవనానికి నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కోరారు.ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని తహసిల్దార్ ఎల్లన్నకు ఆదేశించారు.ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉంటూ కుటుంబ భరోసా పథకం ఎంతో బాగుందని ఫోటోగ్రాఫర్ల కుటుంబంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి అండగా కుటుంబ భరోసా పథకం నిలుస్తుందని ఇలాంటి పథకం తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులుగా పీటర్ ,ఉపాధ్యక్షులుగా రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా విద్య సాగర్, కోశాధికారిగా శరత్ కుమార్, కుటుంబ భరోసా ఇన్చార్జ్ ఖాదర్, ఇసాక్ లతోపాటు కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందించి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కథలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు కుమ్మరి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, గోపి జిల్లా కుటుంబ భరోసా ఇన్చార్జి సత్యనారాయణ, నాయకులు జి.జి పౌలు, ఎస్ వెంకటేష్, ఎల్ఐసి మహమూద్, వజిర్ బాబు, జహంగీర్, ఫోటోగ్రాఫర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఫోటోగ్రాఫర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

# మండలానికి సర్వేయర్లు, జిపిఓలు వచ్చేశారు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సర్వేలో భాగంగా మండలానికి 12 మంది సర్వేయర్లు, 9 మంది జిపిఓ లు నియమిస్తూ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందినట్లు రెవెన్యూ శాఖ అధికారులు వెల్లడించారు. మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీ లను క్లస్టర్స్ గ్రామాలుగా ఎంపిక చేశారు. మండలంలో క్లస్టర్లు గా గ్రామాలుగా ఉప్పునుంతల, పిరాట్వాన్ పల్లి, కంసానిపల్లి, మర్రిపల్లి, పెనిమెళ్ళ, తాడూరు, వెల్టూరు, జప్తి సదగోడు, పెద్దాపూర్ లను ఎంపిక చేశారు. ఇప్పటివరకు ఏడుమంది జిపిఓను బాధ్యతలు స్వీకరించగా, మరో ఇద్దరు జిపిఓలు త్వరలోనే మండలానికి రానున్నట్లు రెవెన్యూ అధికారులు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలానికి సరిపడు సిబ్బందిని నియ మిస్తున్నప్పటికీ భవనం దెబ్బతింటుండడంతో తాత్కాలికంగా తహసీల్దార్ కార్యాలయం సమీపంలో వృధాగా ఉన్న ప్రభుత్వ భవనంలో గురువారం భవనాన్ని రెవెన్యూ అధికారులు పరిశుభ్రతగా చేసుకుంటున్నారు. భవనం సరిపడు గదులున్నప్పటికీ శిథిలావస్థకు చేరుకొని భవనం ఎప్పుడు కులుతుందోనని భయాందోళన గురైన రెవెన్యూ సిబ్బంది జంకుకుంటూ విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ లు ప్రత్యేక దృష్టి సారించి దెబ్బతిన్న తహసీల్దార్ కార్యాలయం మరమ్మతు పనులు సత్వరమే చేపట్టి సిబ్బంది విధులకు, మండల ప్రజల అవసరాల కోసం వచ్చేవారికి సౌకర్యంగా కల్పించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# మహిళా ఆరోగ్య భద్రత కోసం స్వస్త్ నారి శక్తి పరివార్ అభియాన్

**పెబ్బేరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పట్టణ, మండలములోని వివిధ గ్రామాలకు చెందిన మహిళాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ శారద హెల్త్ చెకప్ నిర్వహించి వారికి తగిన మందులు ఇవ్వడం జరిగింది. చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు,దగ్గు,ఆయాసం ఉన్నవారికి ఎక్స్ రే ద్వారా క్షయ వ్యాధినీ గుర్తించడం జరిగింది. స్వస్థ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు ఈ క్రింది తేదీల ప్రకారంగా స్పెషలిస్ట్ డాక్టర్లు వస్తున్నారు. ఈ నెల 20వ తేదీ చిన్న పిల్లల స్పెషలిస్ట్ డాక్టర్23వ తేదీన చర్మ వ్యాధుల స్పెషలిస్ట్, 25వ తేదీన గర్భిణీ స్త్రీల స్పెషలిస్ట్, 27వ తేదీ కంటి వైద్యుల స్పెషలిస్ట్, 28వ తేదీ సైకాలజిస్ట్, స్పెషల్ హెల్త్ క్యాంప్‌లు పట్టణము, మండలంలోని వివిధ గ్రామంలోనీ మహిళలు సద్వినియోగం చేసుకోగలరు.ఈ క్యాంప్‌లో మహిళలకు మాత్రమే చూడబడును. క్యాంపులకు వచ్చేటప్పుడు ఆధార కార్డు తీసుకొని రావాలని మండల వైద్యాధికారి డా. ప్రవళిక తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.ప్రవళిక,హెల్త్ సూపర్‌వైజర్స్ లీలమ్మ,పార్వతి, స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్ తిరుపతయ్య, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ,డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, శారదా ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు

ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ల బృందం

# లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

**నవాబ్‌పేట,సెప్టెంబరు18 ప్రభాతవార్త:** ఈనెల 19 వ తేదీన హైదరాబాదులో జరగబోయే తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని మండల కేంద్రం లోని బంజారా భవన్‌లో ఏర్పరచుకున్న సమావేశంలో లంబాడి హక్కుల పోరాటసమితి మండలఅధ్యక్షులు సంతోష్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు,కులసంఘనాయకులు,విద్యార్థి సంఘనాయకులు,ఉద్యోగ సంఘనాయకులు,మేధా వులు,కవులు,పాల్గొనవలసిందిగా లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు.రాష్ట్ర జనాభాలో 10శాతంగా ఉన్న గిరిజన జనాభాలో,ఏడుశాతంగా ఉన్నలంబాడీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను, భద్రతను,ఆత్మగౌరవాన్ని హరించాలని చూస్తే, సహించేది లేదని జరపతలపెట్టిన,ఈప్రతిష్టాత్మక సభకురావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు కేతావత్ భాస్కర్‌నాయక్,ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, సేవాలా సేన రాష్ట్ర ప్రతినిధి హరినాయక్, సేవాలాల్ సేన జడ్చర్ల అసెంబ్లీ నియోజక వర్గం ఇన్చార్జి చందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రుడు నాయక్, బిజెపి పార్టీ గ్రామ అధ్యక్షులు శీను నాయక్, బిజెపి ఎస్టి మోర్చా మండల ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయక్‌లు ఉన్నారు.



మాట్లాడుతున్న సంతోష్ నాయక్

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**వీపనగండ్ల సెప్టెంబర్ 18, ప్రభాతవార్త;** అండర్ 17, అండర్ 14 కబడి వాలీబాల్ కోకో మండల స్థాయి ఆటల పోటీలు గురువారం నాడు ఎస్ జి ఎఫ్ ఐ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను వీపనగండ్ల ఎస్సై .కె .రాణి .ఎం.ఈ.ఓ మల్లయ్య ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి పాఠశాల విభాగాలలో ప్రభుత్వము ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడలలో బాలబాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతుందని వారు అన్నారు. ప్రధానంగా పాఠ్యపుస్తకాలకే విద్యార్థిని విద్యార్థులు పరిమితం కాకుండా క్రీడల్లో నైపుణ్యత ప్రదర్శించుకునే విధంగా వారి శరీర దారుడ్యాలు, శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంచే విధంగా క్రీడలు వారికి దోహదపడతాయని దీని కోసం ప్రభుత్వం ఎంతో కృషిచేసి క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఇందులో భాగంగానే మండలంలోని 9 జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఇందులో పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు. శుక్రవారం నాడు ముగుస్తాయని వారు తెలిపారు. కబడ్డీ పోటీలో వీపనగండ్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు ఫస్ట్ ప్రైజ్ గెలవగా కల్వరాళ్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు రెండో తెలుసుకోవడం జరిగింది. కోకో క్రీడల్లో తూముకుంట విద్యార్థినులు ఫస్ట్ ప్రైజ్ గెలవగా వీపనగండ్ల విద్యార్థినిలు రెండవ ప్రైజ్ గెలుచు కొన్నారు. కోకోలో బాలుర విభాగానికి సంబంధించిన విద్యార్థులు వీపనగండ్ల గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి ప్రైజ్ గెలుచుకోగా రెండవ ప్రైసు వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు గెలుచుకోవడం జరిగింది అని వీపనగండ్ల ఎంఈఓ తెలియజేశారు. క్రీడా నిర్వాహకులు ఎస్ జి ఎఫ్ ఐ సెక్రటరీ బొలమోని సురేష్ కుమార్, శ్రీకాంత్, రమేష్, శ్రీనివాసులు, పవన్, శిరీష, యాదయ్య, కిషోర్ ,వీపనగండ్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, తూముకుంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, బషీర్ అహ్మద్, సిఆర్పి వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మండల స్థాయి క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్సై .కే .రాణి



ఉప్పునుంతల మంచి సదగోడు వెళ్లే మార్గంలో దెబ్బతిన్న బీటీ రోడ్డు

## వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన రహదారులు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలో చాలావరకు రహదారులు దెబ్బతింది. మొల్గర సమీపంలోఉన్న దుందుభి వాగులో కాజ్‌వే కొట్టుకపోవడంతో అచ్చంపేటకల్వకుర్తి మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఉప్పునుంతల నుంచి సదగోడు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో వర్షాలకు భేటీ కొట్టు కపోయి గోతులు ఏర్పడ్డాయి. మండల కేంద్రం నుంచి సదగోడు, మొల్గర, పెద్దాపూర్, లక్ష్మాపూర్, మామిళ్ళపల్లి గ్రామాల మీదుగా వెళ్లే ప్రధాన రహదారిలో వర్షాలకు భారీ గా దెబ్బతిన్నాయి. ఆర్అండ్‌బి శాఖ పరిధిలో ఉన్న ఈ మార్గంలో దెబ్బతిన్న ప్రాంతాలను సత్వరమే బాగు చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న బాలికల విభాగం

## మండల స్థాయిలో అండర్ 17 క్రీడలు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం తెలంగాణ విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఎస్ జి ఎఫ్ అండర్ 1417 బాల బాలికలకు క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క విభాగంలో ముగ్గురు చొప్పున క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్, జిల్లా గెజిటెడ్ హెచ్ఎంల సంఘం అధ్యక్షుడు, పీఎం శ్రీ పాఠశాల హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పిఇటిలు, పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి అభియాన్‌పై సమావేశం

**నవాబుపేట,సెప్టెంబరు18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమంపై అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాం నాయక్ ఎంఈఓ నాగ్య నాయక్ మాట్లాడుతూ ఆదికర్మయోగి అభియాన్‌యొక్క ముఖ్య ఉద్దేశాన్ని మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం పౌష్టికాహారం విద్య తాగునీరు వనరులను వ్యవ సాయం ఉపాధి వికేంద్రీకరణ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం మండలానికి గాను మండల పరిధిలోని రామ్ సింగ్ తండా ఊరంతా కాకజాల్ తండా లను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్‌తో పాటు ఎంఈఓ నాగ్య నాయక్ ఏపిఎం శ్రీహరి తదితర అధికారులు పాల్గొన్నారు.



ఎల్ ఓ సి లెటర్ ను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## ఎల్‌ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాలటౌన్, సెప్టెంబర్18, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండల పరిధిలోని రేపల్లె చెందిన జి.పద్మమ్మ భర్త జమ్మన్నకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష 50వేలు రూపాయలు ఎల్‌ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు రామాంజనే యులు, నాగేంద్ర యాదవ్, నర్సింహులు, లక్ష్మన్న, దౌలన్న తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

**బిజినేపల్లి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** రైతులు సేంద్రియ వ్యవసాయ విధానాన్ని అవలంబించి అధిక దిగుబడులు పొందాలని రావెప్ విద్యార్థులు సూచించారు. మంగనూర్ గ్రామంలో గురువారం గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు జీవ శిలీంధ్ర నాశకాలను ఉపయోగంపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో వాడే రసాయనాల వల్ల రోజురోజుకు నేల వాయు జల కాలుష్యం అధికమవుతున్నాయని వివరించారు. ట్రైకోడెర్మా విరిడీ అనే జీవ శిలీంధ్ర నాశనం ఉపయోగించి పంటలకు హాని కలిగించే తెగుళ్లు కీటకాలను నాశనం చేయవచ్చు అన్నారు. జీవ శిలింద్రాలు ప్రయోజనాలు ప్రభుత్వ ప్రోత్సాహకాలు పరిమితులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైల్వే విద్యార్థులు మానస, కీర్తి, స్వాతి, మంజుల, శ్రీజ, పూజిత, అంకిత గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బిజెపి నాయకులు

**ఖిల్లా గణపురం సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవ భావంలో భాగంగా జిల్లా ఓబీసీ మోర్చా ఇన్చార్జి అధ్యక్షులు బెల్లూరి ఆశన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల దస్తగిరి ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా దేవాలయం చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను కంప చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరుణ్ మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్ విక్రమ్ శివ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గాలికుంటు, మూతి రోగాల నుంచి మూగజీవాలను రక్షించాలి

### గొర్రెల-మేకల పెంపకదారుల సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ కుమార్ యాదవ్



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

**నారాయణపేట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా లోఎడతెరిపిలేని వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా గొర్రెలు, మేకలు గాలికుంటు, మూతి రోగాలు,సుంకు వంటి వ్యాధుల బారిన పడి మృత్యువాత పడుతున్నాయని,వాటి రక్షణకు తగినచర్యలు తీసుకోవాలని గొర్రెల-మేకల పెంపకదారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా పశువైద్యాధికారి డా. అనిరుద్ కు గురువారం వినతిపత్రం అందజేశారు.సంఘంజిల్లా కన్వీనర్ మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, సంఘం నాయకులు భీమ్ రాజ్ తదితరులు మాట్లాడుతూ గత కొద్ది రోజులలోనే పలు గ్రామాల్లో వందలాది మూగజీవాలు చనిపోవడం వల్ల పెంపకదారులు తీవ్రనష్టపోయారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇటీవల నారాయణపేట మండలం లోనిబొమ్మన్‌పాడు గ్రామంలో ఎలుగుబంటి దాడిలో 25గొర్రె పిల్లలుచనిపోయిన ఘటన, ధన్వాడ మండలంలోని హనుమన్‌పల్లి గ్రామంలో కలుషిత నీరు తాగి 50కి పైగా గొర్రెలు మృత్యువాత పడ్డ సంఘటనలను వారు ప్రస్తావించారు. మూగజీవాల రక్షణకు అధికారులు ముందస్తు ప్రణాళికతో పని చేసిపశువులన్నిటికీ బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం నాయకులు కనకప్ప, గోవిందు, మల్లేష్, నాగరాజు, హనుమంతు, లేసు నాగప్ప, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**ఇటిక్యాల సెప్టెంబర్18, ప్రభాతవార్త;** పంట పొలాలలో రైతులు ఖరీఫ్.రబీసీజన్‌లో సాగు చేసే పంటలకు నాణ్యమైన విత్తనం తీసుకోవాలని అలాగే వరి పంట విత్తనోత్పత్తి పంట సాగుపై రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ కే.కళ్యాణి రైతులకు సూచించారు. గురువారం నాణ్యమైన విత్తనం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎర్రవల్లి. తిమ్మాపురం. కొండపేట గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి రవికుమార్‌తో కలిసి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కే. కళ్యాణి పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంట సాగులో విత్తన ఉత్పత్తిపై తీసుకోవాల్సి న జాగ్రత్తలను రైతులకు వివరిస్తూ దీనివలన పంట ఖర్చు కూడా తగ్గుతుందని రైతులకు వివరించారు. ఇదే సందర్భంగా ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అందించడమే తెలంగాణ ప్రభుత్వం. మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా రైతులను ఆదుకోవడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్. ఏఈఓ నరేష్. రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వెదురు దినోత్సవ వేడుకలు



వెదురు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వెదురు దినోత్సవ వేడుకల్లో భాగంగా సాయిబాబా మందిరంవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెధులు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేంద్రసంఘం అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. వెదురు ఉత్పత్తులనే వాడి కాలుష్యాన్ని నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సూర్యకాంత్, వెంకట్రాములు, అనంతయ్య ,మధుసూదన్ తదితరులు ఉన్నారు.

## హెచ్‌ఐవి ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత ప్రదర్శన

**దేవరకద్ర, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శశికాంత్ ఆధ్వర్యంలో వెన్నెల కల్చరల్ అకాడమీ కళాకారులు దేవరకద్ర మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్, సంత బజార్, కోయిల్ సాగర్ రోడ్ దగ్గర హెచ్‌ఐవి ఎయిడ్స్ నియంత్రణపై కళా ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది.ఈ ప్రదర్శనలో కళాకారులు పల్లె శుద్ధుల ద్వారా ప్రజలకు హెచ్‌ఐవి పట్ల హెచ్‌ఐవి సోకే మార్గాలను వివరించారు. హెచ్‌ఐవి కలుషిత సూది సిరంజిల ద్వారా కలుషితమైన రక్తమార్పిడి ద్వారా అసురక్షిత లైంగిక సంబంధాల వల్ల హెచ్‌ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు సోకుతుందని అవగాహన కలిగించారు. హెచ్‌ఐవి రాకుండా యువతి యువకులు పెళ్లికి ముందు బ్రహ్మచర్యం పాటించాలని పెళ్లి తర్వాత భార్యా భర్తలిద్దరూ ఒకరిపై ఒకరు నమ్మకంగా జీవించాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో అసురక్షిత లైంగికంగా పాల్గొనాలంటే కండోమ్ వాడాలని సూచించారు. హెచ్‌ఐవి పట్ల ఏమైనా అనుమానాలు ఉంటే 1097టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి అనుమానాలు తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నెల కల్చర్ల అకాడమీ డైరెక్టర్ రవిశంకర్, టీంలీడర్ నరసింహ, చెన్నయ్య, వెంకటేష్, యూనీస్,ఎంబిడీవో స్వచ్ఛంద సంస్థప్రతినిధులు నోవా లక్ష్మి, ఆశాజ్యోతి, కిష్టమ్మ, సూపర్వైజర్, బాలసరస్వతి, రేణు, స్వాతి,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలి



ఆర్ఐ రమణకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాల రైతుల సమస్యలు పరిష్కరించి భూభారతి దరఖాస్తుల పరిష్కారం కొరకై సిపిఐఎల్ మాస్ లైన్ పార్టీ, అఖిల భారతఐక్య రైతు సంఘం అధ్వర్యంలో దామరగిద్ద మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. తహసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐ రమణకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ,అఖిల భారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షులు తాయప్ప మాట్లాడుతూ వివిధ గ్రామాల రైతులు భూమి సమస్యలు పరిష్కరించాలని మండల కార్యాలయం చుట్టూ, అధికారుల వెంట నిత్యం ప్రదీక్షణాలు చేస్తున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కారం చెయ్యడం లేదు.భూభారతి పేరుతో జరిగిన రెవెన్యూ సదస్సు లో అనేక దరకస్తూలు చేసుకున్నారు. ఇప్పటికి వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. అందుకని రైతాంగ సమస్యలు, భూభారతి పేరుతో జరిగిన రెవెన్యూ సదస్సు లో మీ దృష్టికి వచ్చిన సమస్యలను పరిస్కారం కొరకు కృషి చేయలని తెలియజేశారు. లేనియడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున అందోళలు చేస్తామని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఐఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు మధు, మహేష్,రాజు నరసింహ, ఉసేనప్ప,బుగ్గప్ప, శ్యామమ్మ, తిప్పన్న, బాలప్ప, రాజు, కనకప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి ఫోటోగ్రాఫర్లు ఆర్థికంగా ఎదగాలి

**వీపనగండ్ల సెప్టెంబర్ 18, ప్రభాతవార్త;** గ్రామీణ స్థాయి ఫోటోగ్రాఫర్లు ఆర్థికంగా మెరుగుపడితేనే వారి కుటుంబాలు బాగుపడతాయని వీపనగండ్ల తహసిల్దార్ వరలక్ష్మి అన్నారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ఫోటో సంక్షేమ సంగం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ తాసిల్దార్ వరలక్ష్మి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు రఘు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె హుస్సేన్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులో ఫోటో ఎక్స్పో సంబంధించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఈ ఫోటో ఎక్స్పో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొత్త టెక్నాలజీలను తెలుసుకోవడానికి ఈ ఫోటో ఎక్స్పోకు వెళితే అవగాహన వస్తుందని వాటి నుండివారి కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడడానికి ఎంతో మేలు జరుగుతుందని వారు అన్నారు. అంతకుముందు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి ఫోటోగ్రాఫర్లకు రాజీవ్ యువ వికాస్ సంక్షేమ పథకాలను గ్రామస్థాయి ఫోటోగ్రాఫర్లకు మంజూరు చేయాలని 55సంవత్సరాలు నిండి ఉన్న ప్రతి సీనియర్ ఫోటోగ్రాఫర్ కి పెన్షన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎక్స్పోకు గ్రామీణ స్థాయి ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి గాపూర్ వెంకట్రావు, శ్రీనివాసులు, రఘు, నాగముని, శివ, తేజ పాల్గొన్నారు.

## వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలి

### వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



పోలీస్ స్టేషన్ల ఎస్సైలతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

**వనపర్తి, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వర్షాకాలంలో ఎక్కువగా విద్యుత్ ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందని, కావున రైతులు అప్రమత్తంగా పంట పొలాల దగ్గరికి వెళ్లి క్రమంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వ్యవసాయ పంట పొలాలలో విద్యుత్ ప్రమాదాల నివారణ గురించి వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్సైలతో దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రైతులు తమ వ్యవసాయ పొలాలో పంటలను పండించుకునేందుకు విద్యుత్ మోటర్లను ఏర్పాటు చేసుకుంటారు.వర్షాకాలం అయినందుకు తడిగా ఉండడం గమనించక రైతులు విద్యుత్ షాక్‌తో ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 11 మంది రైతులు మరణించారు. కుటుంబ యజమాని మృత్యువాతపడడంతో కుటుంబాలు రోడ్డున పడి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కావున జిల్లాలో వ్యవసాయ రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా నివారించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాల్లో విధిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యుత్ ప్రమాద మరణాల నుంచి రైతులను కాపాడాలని ఎస్పీ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలలో స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి నాయకులు

**ఇటిక్యాల సెప్టెంబర్18, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామాలలో స్వచ్ఛభారత్ కింద ప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణానికి అలాగే ఇంకుడు గుంతల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందని ఆ నిధుల ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛభారత్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎర్రవల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు సేవా పక్షం రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని బీచుపల్లి ఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రం వద్ద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్‌రెడ్డి బీజేవైఎం నాయకులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి చెత్తాచెద్దార. ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ కింద భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో ప్రతి గ్రామానికి మరుగుదొడ్లు. ఇంకుడు గుంతలను కేటాయించడం జరిగిందని వాటిని నిర్మించుకొని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అదేవిధంగా రోడ్లపై మురుగునీరు చేరకుండా ఇంటి ముందే ఇంకుడు గుంతలను నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 4వేల 200వందల రూపాయలను ఒక్కో ఇంకుడు గుంతకు నిధులు చెల్లిస్తారని వాటి వల్ల ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని ఆ విధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి రాముడు.మండల బీజేవైఎం అధ్యక్షులు బిసన్న, మండల కార్యదర్శి నర్సింహులు పోలింగ్ బూత్ అధ్యక్షులు మోహన్‌గౌడ్, తిలక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించేందుకే పోటీలు

### - బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సాహితీరెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబరు18,ప్రభాతవార్తః** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల పట్టణ మహిళా మోర్చా ఆధ్వర్యంలో, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి అధ్యక్షతన విశ్వ వికాస్ జూనియర్ కళాశాలలో "ఆపరేషన్ సింధూర్" పై వ్యాసరచన పోటీ, "వికసిత్ భారత్" పై డ్రాయింగ్ పోటీలువిజయవంతంగా నిర్వహించారు.ఈసందర్భంగా సాహితీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యతా భావం పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. యువతలో వికసిత్ భారత్ భావనను మలుపుతిప్పేలా సృజనాత్మకతను వెలికితీయడానికి కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణ మహిళా మోర్చా కమిటీ సభ్యులు అంజలి, కరుణ శ్రీ, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఎద్ల అమర్‌నాథ్‌గౌడ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, జిల్లాఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

**కల్వకుర్తి, సెప్టెంబర్18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద, మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో తోడ్పడుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామానికి చెందిన శ్యాంసుందర్‌కు మంజూరైన రూ.60వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందించారు. అదే విధంగా కల్వకుర్తి పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాన్ కుమార్తె వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్,యెన్నం భూపతిరెడ్డి,ఆర్యవైశ్య మహాసభజిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి,పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**వెల్దండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద, మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలంలోని గానుగట్టు తండాకు చెందిన కొర్ర దేవి అనారోగ్యానికి గురై ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.19 వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సుభాష్, సుమన్‌నాయక్, శ్రీనునాయక్, పవన్ నాయక్, శ్రీకాంత్ నాయక్, మణికంఠ తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

**వెల్దండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన విజయేందర్‌రెడ్డి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందారు. విషయాన్ని కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం నుండి మంజూరైన రూ.26,500 చెక్కును గురువారం కేశమల్ల కృష్ణ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరప్రదాయన్నారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీను,వెంకటయ్య, రాములు, కృష్ణయ్య, బాలయ్య, ధన్వంతరి, హరిలాల్, తిరుపతినాయక్, ప్రశాంత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మిత్ర 85 అవార్డ్స్ పురస్కారం



అవార్డులు పొందిన విద్యార్థులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1985లో ఇంటర్ పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు 2025అన్ని గ్రూపులలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు గురువారం మిత్ర 85 ప్రెసిడెంట్ మోహిన్‌ఖాన్ ఆధ్వర్యంలో నగదుపురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ బి.రాంరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ సుధాకర్,గవర్నమెంట్ హైస్కూల్ హెడ్ మాస్టర్ ప్రసూన, బాలికల హై స్కూల్ నాగార్జున, మిత్ర 85 ప్రెసిడెంట్ మోహిన్‌ఖాన్, ఫైనాన్స్ సెక్రటరీ శోభా, మిత్ర 85 సభ్యులు బాలీశ్వర్ మనోహర్‌లు హజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక మంది విద్యార్థులు అత్యధిక పాస్ పర్సంటజీతో అంకితభావం కలిగిన లెక్చరర్స్‌తో విశాలమైన తరగతి గదులతో కొనసాగుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, సమాజ సేవను అలవర్చుకోవాలని, తల్లిదండ్రులను గౌరవించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభగల విద్యార్థులని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి



ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్18 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ గురువారం కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ ధర్నాలో గ్రామపంచాయతీ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షులు శంకర్, ఊర్కొండ మండల అధ్యక్షులు పరశురాములు, చారగొండ మండల అధ్యక్షులు గెల్వయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బాలస్వామి పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 2 నెలల నుండి 5 నెలల వరకు వేతనాలు చెల్లించకపోవడం వల్ల అప్పులు చేయాల్సి న పరిస్థితులు నెలకొన్నాయని, ఇచ్చే కొద్దిపాటి జీతం కూడా నెల నెల రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే చెల్లించి జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని అదేవిధంగా పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణమ్మ, హుస్సేన్, లక్ష్మమ్మ, శాంతమ్మ, అలివేలు, ఆంజనేయులు, కృష్ణయ్య, జంగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ గ్యాంగ్ హనుమంతు

**దామరగిద్ద, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని నడిబొడ్డున హైదరాబాదు నగరంలో సరూర్‌నగర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరైంది కాదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని దుండగులకు తగిన శిక్ష పడేటట్లుగా చూడాలని అన్నారు.

## జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా లక్ష్మిశ్యామ్ సుందర్‌గౌడ్

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** నారాయణపేట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్‌ను రాష్ట్ర పార్టీ ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ బిజెపి పార్టీ నుండి మున్సిపల్ కౌన్సిలర్‌గా, 3 సార్లు ఉమ్మడి మహబూబ్‌గర్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా,రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా రెండు సార్లు నారాయణపేట జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ఎంపికై బిజెపి పార్టీ బలోపేతానికి అందించిన సేవలను గుర్తించి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తనపై నమ్మకం ఉంచి ఎంపిక చేసిన ఆపార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని షేర్‌పల్లి గ్రామానికి చెందిన సుంకన్న గారి గోవిందమ్మకు ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, నగరాల నరేందర్ రెడ్డి, సేరిపల్లె వెంకటేష్ సాగర్, రవీందర్ గౌడ్, జుర్రు కురుమూర్తి కాంగ్రెస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమం

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని షేర్‌పల్లి గ్రామంలో సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీరంగాపూర్ మండల బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎల్లస్వామి యాదవ్, మండల సేవా పక్ష కన్వీనర్ విరాట్ నాయుడు, మండల యువ మోర్చా అధ్యక్షులు నరేష్ యాదవ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చరణ్ నాయుడు, శక్తి కేంద్రం ఇంచార్జి ఉపేందర్, భూత్ అధ్యక్షుడు శివయ్య, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాయిలు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన వర్కాల సాయిలు, వర్కాల ఆంజనేయులు స్కుటిపై కుర్మిద గ్రామం నుంచి కల్వకుర్తికి వస్తున్న తరుణంలో ఇండియన్ పెట్రోల్ బంక్ సూర్యలత స్పిన్నింగ్ మిల్లు సమీపంలో స్కూటీ, బైకులు ఢీకొన్నాయి.ఈ సంఘటనలో సాయిలు, ఆంజనేయులుకు తీవ్ర గాయాలు కాగా ప్రథమ చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వఆసుపత్రికి తరలించిచికిత్స నిర్వహించారు. సాయిలు తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావమైంది. సాయిలుకు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.మరో వ్యక్తి ఆంజనేయులు కుడి కాలు తోడలో ఎముకలు విరిగిపోవడంతో ప్రయివేటు ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

## గద్వాల ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

### అలంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప



ఫిర్యాదు చేస్తున్న అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప

**అలంపూర్ సెప్టెంబర్18, ప్రభాతవార్త:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై జిల్లా ఎస్పీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు.నిన్నటి దినం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా పాల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తమ ముఖ్య అనుచరులను మాత్రమే స్టేజిపై ఆహ్వానించి కూర్చోబెట్టడం. మిగిలిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్పను ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులను కూర్చోబెట్టకపోవడంతో ప్రోటోకాల్ రగడ పాటించకపోవడం చాలా అన్యాయమని అన్నారు.ఈ క్రమంలో బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దురుసు ప్రవర్తనతో దొడ్డప్ప, శ్రీనివాసులను అసభ్య పదజాలంతో మాట్లాడి అలంపూర్ ప్రజల మనోభావాలను దెబ్బ తీయడంతో ఈరోజు అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు తమ కార్యకర్తలతో కలిసి ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి మరియు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం చేశామన్నారు. ఈ ఫిర్యాదు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమానికి అలంపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

**అయిజ సెప్టెంబర్ 18, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల పేరు చెప్పి అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్‌జ్యోతి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ఇందిరమ్మ గృహాలకు మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఎర్ర మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు దేనికి తరలిస్తున్నాయన్న సమాచారం మేరకు తాను తనిఖీ చేశానని ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ లేఖల ఆధారంగా ఇందిరమ్మ గృహాలకు తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు.అలాగే ఇందిరమ్మ గృహాల పేరు చెప్పివేరే అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. దీనిపై మున్సిపల్ అధికారితోపాటు రెవెన్యూ అధికారి పర్యవేక్షణ చేయాల్సిందిగా అధికారులకు ఆదేశించారు.

## రీజనల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు సమన్యాయం చేయాలని సీఎంకు వినతి


నియోజకవర్గ అభివృద్ధిపై సీఎంతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, సెప్టెంబర్18 ప్రభాతవార్త:** తుక్కుగూడ ఓఆర్ఆర్ నుంచి నూతనంగా ఏర్పాటు చేయనున్న రీజనల్ రింగ్ రోడ్డులో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి, ఆమనగల్లు, మాడ్గుల మండలాల్లో భూములు కోల్పోతున్న రైతులకు సమన్యాయం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని పలు రోడ్లు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రీజనల్ రింగ్‌రోడ్డులో భాగంగా భూములు కోల్పోతున్న భాధిత రైతుల నుండి ఇటీవల వచ్చిన వినతులు, నిరసనల గురించి సీఎంతో ఎమ్మెల్యే చర్చించి భూబాధితులకు ప్రస్తుత కాలానికి తగిన పరిహారాలను అందించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి మన ప్రాంతవాసులైన ఆమనగల్లు, మాడ్గుల మరియు తలకొండపల్లి మండలాల వివిధ గ్రామాల భూబాధితులకు నష్టం కలుగకుండాచూసుకుంటామని హామీఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి : డిఎస్పీ ఎన్.లింగయ్య


పోలీసు అధికారులతో మాట్లాడుతున్న డీఎస్పీ

**నారాయణపేట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో పెండింగ్ కేసులు నేరాల నియంత్రణపై గురువారం డిఎస్పీ ఎన్.లింగయ్య కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. సర్కిల్ పరిధిలోని సిఐలు ఎస్సైలతో మాట్లాడిన ఆయన పెండింగ్ కేసుల్లో గ్రేవ్ నాన్‌గ్రేవ్ కేసులను పారదర్శకంగా నాణ్యమైన ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి చేయాలని ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఎస్ పి ప్రకారం విచారణ జరిపి శిక్షల శాతం పెంచాలని అక్రమ ఇసుక రవాణా గంజాయి గుట్కా పేకాట పై ప్రత్యేక తనిఖీలు చేసి సమూలంగా నిర్మూలించాలని సూచించారు. ఫోక్సో ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో 60 రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. అలాగే లాంగ్ పెండింగ్ కేసులు తక్షణమే ఛేదించి ఆధునిక టెక్నాలజీని వినియోగించి విచారణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐలు సైదులు, బాలరాజు, విజయ్‌కుమార్, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బిజెపి నాయకులు

**అలంపూర్ సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జయంతి సందర్భంగా 18వ తేదీ అనగా నేడు అలంపూర్ నియోజకవర్గ అలంపూర్ మండలం లో లింగనవాయి గ్రామం నందు లింగన్న బావి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది గ్రామంలో ప్రతి వ్యక్తి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనిసహకరించడం జరిగిందని వారు తెలిపారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలోని స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పల్లెటూరును పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఓబిసిమండల అధ్యక్షుడు లక్ష్మణ్, ఇంచార్జ్ జంగంనాగమల్లయ్య, జిల్లా కౌన్సిల్ నెంబర్ రంగ స్వామి, జిల్లా కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్, రవికుమార్ యాదవ్, మాజీఅధ్యక్షుడు జగన్ సీనియర్‌నాయకులు దానరెడ్డి, సాయిబాబా, గుర్నాథ్‌రెడ్డి, నరసింహ, కార్తీక్, బూత్ అధ్యక్షులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## కార్మికుల సేవలు అమూల్యం

**- పారిశుధ్య కార్మికులను సన్మానించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్**

**జడ్చర్ల, సెప్టెంబరు18, ప్రభాతవార్త:** "స్వచ్ఛతలో భాగస్వాములైన కార్మికుల సేవలు అమూల్య మైనవి" అని రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ పేర్కొన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమాల భాగంగా, భారతీయ జనతా పార్టీ – జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నినాదంతో మునిసిపల్ కార్మికుల సేవలను గుర్తించి బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు ఆధ్వర్యంలో జీపీ ఫంక్షన్ హాల్ లో వారికి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతికుమార్ కార్మికులకు శాలువా కప్పి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రముఖ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రతాప్ రెడ్డి, మధు, శ్రీనివాస్ గౌడ్, కౌరంపేట్ కిట్టు, నడిమింటి శ్రీనివాస్, రాజు, అవినాష్, సామ్య నాయక్, నవీన్, శివ, రాకీ, చెన్నకేశవులు, యాదగిరి పాల్గొన్నారు.

## పాఠశాల ఆటస్థలం కబ్జా చేశారన ఫిర్యాదుపై విచారణ

**ఊట్కూర్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ఊట్కూరు మండల కేంద్రం గ్రామకంఠంలోని పాఠశాల ఆటస్థలాన్ని స్థిరాస్తి వ్యాపారులు కబ్జా చేశారని గ్రామ పెద్దలు కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు గురువారం ఆటస్థలాన్ని పరిశీలించారు. డిపిఓ సుధాకర్‌రెడ్డి, పంచా యతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావుతో కలిసి స్థలాన్ని తనిఖీ చేసిగ్రామపెద్దల నుండి వివరాలు సేకరిం చారు. మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ జిల్లా వైస్ చైర్మన్ గరిడీ నింగారెడ్డి, పలువురు విద్యార్థి సంఘం నాయకులు అధికారులకు స్థలం వివరాలను అందజేశారు. ఆటస్థలం కబ్జా విషయమై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని డిపిఓ సుధాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన సనాతన బాలస్వామి

**లింగాల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా సనాతన బాలస్వామి నూతనంగా ఎన్నికైనారు. పాత పెన్షన్ సాధనే అంతిమ లక్ష్యంగా పాత పెన్షన్ సాధనోద్యమంలో దశాబ్ది కాలంగా కృషి చేశారు. గురువారం తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ సిపిఎస్ రాష్ట్ర కోశాధికారిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగవెల్లి నియ మాక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శోభన్, సాయి, జాఫర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్‌కు ఘన సన్మానం

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ నాగేంద్రం ఇటీవల బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గురువారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వెంకటేడ్డి, వనపర్తి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్దం వినోద్ యాదవ్, అశోక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేసిన వ్యక్తి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి భాగం..

స్వలాభం కొరకు గంజాయి సాగు చేస్తున్నాడని సమాచారం మేరకు గట్టు ఎస్ఐ, సిబ్బంది , అగ్రికల్చర్ ఆఫీసర్, రెవెన్యూ ఆఫీసర్, పంచాయత్ సెక్రెటరీ కలిసి బోయలగూడెంలోని తనిఖీలు చేయగా గంజాయి మొక్కలు దొరకడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. సాగుచేస్తున్న నిందితుడు బస్వాపురం ప్రాణేశ్ ను గురువారం రిమాండు తరలినట్లు సిఐ తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

మొదటి పేజీ తరువాయి భాగం..

అధికారులు లంచం ఇవ్వాల్సిందేనని కరాఖండిగా చెప్పినట్లు తెలిపారు. దీంతో ఏసీబీని ఆశ్రయించిన రైతు అందించిన ఆధారాల మేరకు ఏసీబీ బృందం లింగస్వామి, జిలాని, కిషన్ నాయక్‌లతో గురువారం కొత్తకోట మండల కార్యాలయంలో సంబంధిత అధికారులను విచారణ చేపట్టారు. రైతు వివరాల ప్రకారం అధికారుల అవినీతి నిర్ధారణ కావడంతో వారిపై కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరచనున్నట్టు తెలిపారు.

## శేరుపల్లిలో బీజేపీ స్వచ్ఛభారత్



**భూత్పూర్, సెప్టెంబర్18, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డు శేరుపల్లి(బి)లో గురువారం భారతీయ జనతా పార్టీ(బీజేపీ) స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వార్డులను శుభ్రంచేశారు. రోడ్ల పక్కన చెత్తచెదారాలను తొలగించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా మోదీ స్వచ్ఛ భారత్ నినాదాన్ని నిజం చేసేందుకు శ్రమదానం నిర్వహి స్తున్నట్లు బీజేపీ భూత్పూర్ మండల అధ్యక్షుడు గూటం శ్రీనుతెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గూటం శ్రీనుతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు చిల్లా గాల్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఫారూక్, కెంద్యాల శ్రీనివాసులు(ఐదిండ్ల శ్రీను) ఇతర నాయకులు మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

# జడ్చర్ల డిగ్రీ కళాశాలలో స్నాతకోత్సవ కార్యక్రమం

**శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం**


విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న దృశ్యం

**జడ్చర్ల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** డా. బి.ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్ల యందు టీఎస్ కేసి ఉమీద్ వారి సంయుక్త సారధ్యంలో కళాశాలలో ఫస్ట్ లీప్ కెరీర్ రీడినెస్ అండ్ ఎంపవర్ మెంట్ ప్రోగ్రాం ఉమీద్ టీం నిర్వహించడం జరిగింది. కళాశాల తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు ఎంప్లాయి బిలిటీ సామర్థ్యాల కల్పనపై 30 రోజుల శిక్షణ తరగతులు పూర్తి చేసుకొని గురువారం నాడు ఘనంగా స్నాతకోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్‌ప్రొఫెసర్ జి.సుకన్య నేతృత్వంలో నిర్వహిం చడం జరిగింది. మహిళా సాధికారతకు సంబంధించిన అంశాలతో పాటు వ్యవస్థాపకత అంశాలపై మంచి పట్టు సాధించడం వల్ల ఉద్యోగ కల్పన సులభతరమవుతుందని, దానికి కళాశాల స్థాయి నుండి తగిన విధంగావిద్యార్థులు తమశక్తి సామర్థ్యాలను మలుచు కోవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఉమీద్ వారి సహకా రంతో విద్యార్థినులకు మాత్రమే జూలై మాసంలో తరగతులను ప్రారంభించి సెప్టెంబర్ వరకు నిర్వహించడం జరిగింది ఈ శిక్షణ లో భాగంగా విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ అండ్ కంప్యూటర్ బేస్డ్ స్కిల్స్ క్షుణ్ణంగా నేర్చుకున్నారు. భావ వ్యక్తీకరణ ఉద్యోగ సాధనలో ఎంత ప్రముఖమైనదో, విద్యార్థులు తెలుసుకోగలిగారు. వివిధ రంగాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలు అంది పుచ్చుకోవడానికి, అవసరమైన నైపుణ్యాల కల్పనకు ఉమీద్ వారు నిర్వహించిన శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగ కరంగా ఉన్నాయని టీఎస్ కేసి కోఆర్డినేటర్ డా. బినాగలక్ష్మి తెలియజేశారు. ఈ శిక్షణలో ఉత్తీర్ణత సాధించిన 57 మంది విద్యార్థులు సర్టిఫికెట్ల ను స్వీకరించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగ సాధన కన్నా వ్యవ స్థాపకతతో ఉద్యోగ కల్పన చేయగలిగే వ్యవస్థాపకుడిగా తమ భవి ష్యత్తును రూపుదిద్దుకొని తమతోపాటు మరి కొంతమందికి ఉద్యో గాలను సృష్టించే విధంగా భవిష్యత్తు తరంలో ఎదగాలని ఔట్రీచ్ మేనేజర్ కృపా అభిప్రాయపడ్డారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమాని కి కళాశాల ప్రిన్సిపల్ ప్రొ॥ జి.సుకన్య ముఖ్య అతిథిగా వ్యవహ రించగా, విహబ్ ప్రతినిధులు సౌమ్య, వినయ్ వ్యవస్థాపకతపై కార్య శాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీనివాసులు, రాఘవేందర్‌రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్, కళ్యా ణి నరసింహారావు హిందీ అసోసియేట్ ప్రొఫెసర్, వీరప్రతాప్, టిఎస్ కేసి మెంటర్‌కృప, ఔట్రీచ్ మేనేజర్‌శిరీష, నందిని రహమతు నిస ఉమిద్ బృందము నుండి హాజరయ్యారు. విహబ్ నుండి సౌమ్యవినయ్ రిసోర్స్ పర్సన్స్‌గా పాలుపంచుకున్నారు. ఈ కళాశాలలో ద్వారా కార్యక్రమము ద్వారా అత్యధికంగా విద్యార్థులు సర్టిఫికెట్లను సాధించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియ జేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింతచురుగ్గా అన్ని కార్యక్ర మాలలో తమశక్తి యుక్తులను మెరుగు పరుచుకునేందుకు కార్యక్ర మాలు ఉపయుక్తమని వక్తలు అభిప్రాయపడ్డారు. సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవంలో భాగంగా విద్యార్థినిల ందరికీ సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హరిణి, లక్ష్మీ ప్రసన్న, వైష్ణ విద్యార్థులను ఉమీద్ టీం సత్కరించారు.

# అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టాలి

**బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్**


ఆర్ఎంఓ డా. శివప్రసాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్

**వనపర్తి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి శానిటరీ, భద్రత, సంరక్షణ నిర్వహణ చూసే ఐహెచ్ఎఫ్ ఎంఎస్ ఏజెన్సీపై వస్తున్న అవినీతి ఆరోపణలపై పారదర్శకమైన సమగ్ర విచారణ జరపాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అవినీతి ఆరోపణలపైపారదర్శకంగా విచారణ చేపట్టాలని, విచారణ రిపోర్టును బహిరంగంగా ప్రవేశపెట్టాలని, అవినీతిలో బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అంబియన్స్ ఏజెన్సీని రద్దు చేయాలని కోరుతూ ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు అనంతరం జనరల్ ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ శివ ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతూ వనపర్తి జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు చాలీచాలని వేతనాలతోతీవ్రమైన పని భారంతో సతమతమవుతు న్నారని అన్నారు. కార్మికులకు న్యాయం చేయాలని ఇప్పటికే అనేక సార్లు వైద్య శాఖ ఉన్నత అధికారులకు, జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదులు చేయడం జరిగిందని పలు దఫాలుగా శాఖపరమైన విచారణలు జరిపారని ఈ విచారణ సమయంలో కార్మికులకు వేతనాలు కూడా సకాలంలో అందకపోయినా విచారణ అధికారులకు ఆసుపత్రి అధికారులకు కార్మికులు సహకరించారని అన్నారు. ఎన్ని పర్యా యాలు విచారణ జరిపినవిచారణలో వెల్లడైనా అవినీతి అక్రమాలు, కార్మికుల అందుతున్న వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపులు లాంటివి బహిర్గతం కావడంలేదని, విచారణ రిపోర్టు బుట్టదాకల వుతున్నదని మండిపడ్డారు. 2022 సంవత్సరంలోని ఆగస్టు నెల ఒక నెల వేతనం కార్మికులకు ఇప్పటికీ అందించలేదని అధికారు లకు ఫిర్యాదు చేస్తే అది మాకు సంబంధం లేదని వైద్య విధాన పరిషత్ పరిధిలో అధికారులదని, అప్పటి వైద్య విధాన పరిషత్ అధికారుల ఉదాసీనత అసమర్థత నిర్లక్ష్యం కారణంగా కార్మికులు నెల వేతనం కోల్పోయారని ఈ విషయంపై అప్పటి ఏజెన్సీ కాంట్రాక్టర్‌ని నిలదీస్తే బడ్జెట్ రాలేదనిదాట వేస్తున్నారని మొత్తంగా కార్మికుల నెల రోజుల కష్టార్జితం మాత్రం బూడిదల పోసిన పన్నీ రుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక పారదర్శకంగా విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలని, అవినీతి అక్రమ లు జరిగినట్లు రుజువైతే సంబంధిత బాధ్యుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్రాంచ్ యూనియన్ నేతలు కార్మికులు గంధం శ్రీను, నరసింహ, రాజేష్, రాజశేఖర్, కృష్ణ, భరత్, ఆనంద్, షాబాద్, శివ, జలాల్ కళావతి, లక్ష్మి, భాగ్య, ఇందిరా, కావేరి, పార్వతమ్మ, గోవిందమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల ఖాళీలను వెంటనే భర్తీ చేయండి

**అదనపు కలెక్టరుకు బీసీ పొలిటికల్ జెఎసి వినతి**


జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు వినతిపత్రం అందజేస్తున్న రాచాల

**వనపర్తి, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్ట రేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలతో అనేకమంది రేషన్ డీలర్లు లేరని, మరి కొంతమంది 6ఏ కేసులపై సస్పెన్షన్లో ఉన్నారన్నారు. రేషన్ షాపులు ఎవరి పేరుపై ఉంటున్నాయో వారే అందుబాటులో ఉంటూప్రజలకు నిత్యావసర సరుకులు అందించాలని, అలా కాకుండా లైసెన్స్ తమ పేరుపై పెట్టుకొని ఇతరులతో రేషన్ షాపు లను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేస్తున్న సరుకులను అందించాల్సిన బాధ్యతలో ఉండా ల్సిన వారు తప్పుడు మార్గంలో ఉంటున్నారని, అలాంటి వారిపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాంటి వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని ప్రజా పంపిణీవ్యవస్థను సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందాల్సిన సరుకుల విషయంలో ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా జరగాలన్నది బీసీ పొలిటికల్ జేఏసీ ఉద్దేశమని, రేషన్ డీలర్లకు బీసీ పొలిటికల్ జేఏసీ వ్యతిరేకంకాదని, గతంలో రేషన్ డీలర్లకు వేతనాలు పెంచా లని బీసీ పొలిటికల్ జేఏసీ పోరాటం చేసిందని గుర్తు చేశారు. తక్షణమే రేషన్ డీలర్లలో ఉన్న అవకతవకలను సరిచేసి, తప్పుడు మార్గంలో ఉన్న వారిపై చర్యలు తీసుకొని, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ తరఫున ఆయన అధికారులను కోరారు. అదనపు కలెక్టర్ ఈ విషయంపై సానుకూలంగా స్పందిం చారని రాచాల తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, నాగరాజు, యశ్వంత్, రాములు, రంగన్న, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన

**దేవరకద్ర, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత, దూరంగా ఉండాలని దేవరకద్ర ఎస్సై బి.నాగన్న అన్నారు. గురువారం దేవరకద్ర మండల కేంద్రంలో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ఆవరణలో యాంటీ నార్కోటిక్ ఈగల్ స్పోర్ట్స్ తెలంగాణ మాదకద్రవ్యాల అవగాహన సదస్సు సోనియా రాణి గుత్తా ఈగల్ ఫోర్స్ టీం దేవరకద్ర ఎస్సై నాగన్న కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులతో మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు విద్యార్థులు, యువత, దూరంగా ఉండాలనిసూచించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్ప వాళ్లను చేయాలనే ఆశతోఉంటే కొంతమందియువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నార న్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉందని దేవరకద్ర ఎస్సై బి.నాగన్న అన్నారు.

## నసర్లాబాద్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**జడ్చర్ల సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, "సేవా పఖ్వాడ్" కార్యక్రమం భాగంగా 18 సెప్టెంబర్ 2025న తెలంగాణ రాష్ట్రం, జడ్చర్ల నియోజక వర్గం, నసర్లాబాద్. బూతు అధ్యక్షుడు గణపతి గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు యాట రామకృష్ణ , మాజీ అధ్యక్షులు రమేష్ జీ , మండల ఉపాధ్యక్షుడు మహేష్ ముదిరాజ్ , జె.ఎస్. మల్లేష్ యాదవ్, మహేందర్ నాయక్, మోహన్ నాయక్, శివకుమార్ యాదవ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని రహదారులు, శివాలయం టెంపుల్ ఆధ్వర్యంలో జరిగింది. బస్టాండ్ మరియు ఇతర సామూహిక ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రజలలో శుభ్రత పట్లఅవగాహన పెంపొందించేందుకు వాలంటీర్లు స్వచ్ఛ తపై సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు శుభ్రత ప్రాధాన్యత గురించి అవగాహన కలిగించడమే కాక, గ్రామాన్ని పరిశుభ్రమైన వాతావరణంగా తీర్చిదిద్దే దిశగా ఒక గొప్ప అడుగు వేసినట్లయింది.

## ఆటో ప్రమాదంలో గాయపడిన యువతి మృతి

**ఊట్కూర్, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన లింగప్ప భార్య భార్గవి అలియాస్ పవిత్ర (21) ఆటో బోల్తా పడగా తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ నెల 9న కొల్లూరు– మల్లేపల్లి మార్గ మధ్యలో జరిగిన ప్రమాదంలో భర్తతో పాటు గాయపడిన ఆమెను మక్తల్ ఆస్పత్రి నుంచి హైదరాబాద్‌కి తరలించగా బుధవారం అర్ధరాత్రి మరణించినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మృతురాలి తండ్రి హన్మంతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**లింగాల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా జనరల్ ప్రత్యేక వైద్యులు మౌర్య అన్నారు. గురువారం లింగాల ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త నారీ స్వశక్తి పరివారీ అభియాన్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ అనేది అక్టోబర్ 2 తేది వరకు ఒక్కక్క రోజు ఒక్కో ఆసుపత్రిలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ స్పెషలిస్ట్ మౌర్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీరు మాత్రమే త్రాగాలని సూచించారు. చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు ప్రశాంత్ పాల్గొన్నారు.

## పోతులమడుగు జెడ్పీహెచ్ఎస్‌లో ఎకోక్లబ్

**భూత్పూర్, సెప్టెంబర్18, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో పచ్చదనం, పరిశుభ్రత అలవరచేందుకు భూత్పూర్ మండలం పోతులమడుగు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఎకోక్లబ్ గురువారం ఏర్పాటు చేసి నట్లు పాఠశాల జీహెచ్ఎం, ఎంఈఓ ఉషారాణి తెలిపారు. ఎకోక్లబ్ ద్వారా విద్యార్థిని విద్యార్థుల్ని నాలుగు గ్రూపులు హౌస్ కమిటీలేర్పాటు చేసి, ఆరోగ్య, విద్యా, పరిశుభ్రత, పచ్చదనం వంటి అంశాలలో కమిటీలు వేసినట్లు ఎంఈఓ తెలిపారు. పచ్చదనం, పరిశుభ్రతపై పిల్లలచే ప్రతిజ్ఞ చేయించినట్లు ఎంఈఓ ఉషారాణి తెలిపారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**దామరగిద్ద ఎస్సై రాజు**

**దామరగిద్ద, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్లో మండల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్ 14,17 వాలీబాల్ టోర్నీ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో మండలంలో ఉన్న కానుకుర్తి, దామరగిద్ద, క్యాతన్ పల్లి, విఠలాపూర్, మొగులమడక, కంసాన్పల్లి తదితర గ్రామాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపా ధ్యాయులు, పాల్గొన్నారు. ఈ పోటీలను ఎస్సై రాజు, పిఎసిఎస్ చైర్మన్ ఈదప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సురేష్, పిడి బాలరాజ్ ప్రారంభించారు. ఈ పోటీలలో అండర్ 14 వాలీబాల్ పోటీలో ప్రథమ బహుమతి దామరగిద్ద, రెండో బహుమతి విఠలా పూర్ జట్లు విజేతలుగా నిలిచారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి : సిఐటియు

**నారాయణపేట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. కోటకొండ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బండ మీది బల్ రామ్ మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు రెగ్యులర్‌గా ఇవ్వకపోవడం వల్లవారు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతు న్నారు. కనీస అవసరాలు కూడా తీరడం లేదు పెండింగ్ వేతనాల ను వెంటనే విడుదల చేయాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందో ళనకు దిగుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు డి.కృష్ణయ్య, కిష్టప్ప, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో బతుకమ్మ సంబరాలు

**ధన్వాడ, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ధన్వా డలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మెర్సి వసంత మాట్లాడుతూ బతుకమ్మ పండగ గురించి. బతుకమ్మ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన 9రోజుల పూల పండుగ. ఇది ప్రకృతిని పూజించే పండుగ, దీనిలో మహిళలు రంగురంగుల పూలతో గౌరి దేవిని అలంకరించి, పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ, చివరి రోజున ఆ పూలను చెరువులలో నిమజ్జనం చేస్తారన్నారు. ఈ పండుగ ముఖ్య ఉద్దేశ్యం పార్వతీ దేవిని ఆశీర్వాదం కోరడం, ప్రకృతికి కృతజ్ఞతలు తెలపడం అని ప్రిన్సిపల్ మెర్సి వసంత చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం - విద్య ప్రాధాన్యంపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన

**ఊట్కూర్, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రం లోని రైతు వేదిక దగ్గర బ్యాచ్–2లోని 110 మంది అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బీ పడాయీ, బీపై మూడు రోజుల శిక్షణ ఇచ్చారు. సీడీపీఓ జయ, ఆధ్వర్యంలో జరిగిన ఈశిక్షణలో మాస్టర్ ట్రైనర్లుగా సూపర్వైజర్లు రాజేశ్వరి, గీత, చంద్రకళ, బ్లాక్ కోఆర్డినేటర్ నరసిం హపాల్గొన్నారు. మొదటి రోజు విద్యపై, రెండవ రోజుపోష కాహా రంపై, మూడవ రోజుదివ్యాంగ పిల్లల సంరక్షణపై అవగాహన కల్పించారు. పోషణ మాసంలోభాగంగా అంగన్‌వాడీటీచర్లు ఊట్కూ ర్‌అంబేద్కర్‌చౌరస్తాలోర్యాలీ, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** హిందీ దివస్ పురస్కరించుకొని బుధవారం హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ డిగ్రీ, ఆయా పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, ఉప న్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సమితి సభ్యులు బల్వీర్, శంకర్, సుఖదేవ్, అమర్నాథ్, విట్టల్ రావుతో బాటు తదితరులు ఉన్నారు.

## రూరల్ పీఎస్‌కు ఎల్ఈడీ టీవీ అందజేత

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** నారాయణపేట రూరల్ పోలీసు స్టేషనులో సీసీ కెమెరాల పరిశీలన నిమిత్తం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు గురువారం పోలీసు స్టేషనులో సబ్ ఇన్ స్పెక్టర్ రాములుకు ఎల్ఈడీ టీవీని అందజేశారు. ఈ సంద ర్భంగా ఫౌండేషన్ సభ్యులు గడ్డంతిప్పన్న మాట్లాడుతూ నారా యణపేట రూరల్ పీఎస్‌లో సీసీ కెమెరాల పరిశీలన నిమిత్తం టీవీ అవసరం ఉందని ఎస్ఐ రాములు, సిబ్బంది గతంలో ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేయగా, అందుకు స్పందించిన రాజ్ కుమార్ రెడ్డి గతంలో ఒక ఎల్ఈడీ టీవీ, గురువారం ఒక ఎల్ఈడీ టీవీని అందజేసినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయం చేసేందుకు తమ ఫౌండేషన్ ఎల్లవేళలాముందుంటుందని పేర్కొన్నారు. ఎల్ఈడీ టీవీని అందజే సినందుకు చైర్మన్‌రాజ్ కుమార్‌రెడ్డికి, సభ్యులకు పోలీసు అధికా రులు ధన్యవాదాలు తెలిపారు. టీవీ అందజేసిన వారిలో ఫౌండేషన్ సభ్యులు హన్మంతు ముదిరాజ్, కృష్ణ యాదవ్, ఎం.సంతోష్, అశోక్, వై.సంతోష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

**చిన్నచింతకుంట, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** నాణ్యమైన విత్తనాల ద్వారానే అధిక దిగుబడి సాధ్యమని జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డా. శశిభూషణ్ అన్నారు. గురువారం క్షేత్ర పర్యటనలో భాగంగా లాల్ కోట, పల్లమర్రి, పరిదీపూర్, నెల్లి కొండి, సీతారాంపేట గ్రామాలలో వరి పంటను పరిశీలించి రైతుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు నాణ్యమైన వరి, కంది, పచ్చజొన్న రకాల విత్తనాలు అందించిన నేపథ్యంలో వాటి విత్తనోత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాణ్యమైన విత్తనంతోపెట్టుబడి ఖర్చు సైతం తక్కువ అవుతుంద న్నారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అందించడమే తెలంగాణ ప్రభుత్వం మరియు ప్రొ॥ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సంయుక్త లక్ష్యంఅన్నారు. వీరి వెంట వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతు ఇంట.. విత్తన పంట

**దేవరకద్ర, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** నాణ్యమైన విత్తనాల ద్వారానే అధిక దిగుబడులు సాధ్యమని జయశంకర్ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డా. శశి భూషణ్ అన్నారు. గురువారం కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేసి, రైతులతో మాట్లాడుతూ రైతులకునాణ్యమైన విత్తనా లు అందించి, పంట దిగుబడులు వచ్చాక తిరిగి అవే విత్తనాలను ఇతర రైతులకు పంపిణీ చేసేలా స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నాణ్యమైన వితనం... రైతన్నకు నేస్తం పథకం రూపొందించింది అన్నారు. ఇందులో భాగంగా అభ్యుదయ రైతులకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రూపొందించిన నాణ్యమైన వరి, కంది, పచ్చ జొన్న, విత్తనాలు అందిస్తున్నారు. విత్తన ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాణ్యమైన విత్తనంలో పెట్టుబడి ఖర్చు సైతం తక్కువ అవుతుంది అన్నారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అందించడమే తెలంగాణ ప్రభుత్వ ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం సంయుక్త లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గాయత్రి, వ్యవసాయ శాఖ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.